# నవభూమి

## తెలంగాణ అనుబంధం

12 సెప్టెంబర్,2024 గురువారం పేజీలు:6

www.epaper.navabhoomi.in






కేంద్ర బృందం

# రాష్ట్ర పర్యటన

- రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్రంలో పర్యటన

**హైదరాబాద్ సెప్టెంబర్ 11, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నేడు రాష్ట్ర పర్యటనకు వచ్చింది. ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియజేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఎన్ డి ఎంఏ మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను కూడా సీఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను,



పర్యావరణ విపత్తు సమస్యను కూడా సి.ఎస్ ప్రస్తావించారు. ఈ పర్యావరణ విపత్తుకు మూలకారణాన్ని తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర బృందం సి.ఎస్ కు సూచించింది.

విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు. వరద నష్టం ప్రాథమిక అంచనాలు రూ.5,438 కోట్లుగా ఉన్నాయని, పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు. వ్యవసాయం, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, ఇంధనం, పశుసంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందాలకు జరిగిన నష్టాన్ని వివరించారు.

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. ఆయా జిల్లాల్లో వర్షాల వల్ల జరిగిన అపార నష్టాన్ని వారికి ఈ ప్రదర్శనలో వివరించారు. వరద ప్రభావిత జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో కేంద్ర బృందాలు పర్యటించి వరదల్లో చిక్కుకున్న వారితో సంభాషించడంతోపాటు జిల్లా యంత్రాంగంతోనూ చర్చలు జరుపుతాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె రామకృష్ణారావు, వికాస్ రాజ్, అడిషనల్ డిజి మహేష్ భగవత్, డిజి ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్, హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.





# కేసీఆర్‌కు నో ఎంట్రీ..

# రీ ఎంట్రీ ఇంకెక్కడిది

- జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎంను తరిమికొడతాం
- కాంగ్రెస్ పెద్దలకు ముడుపులు ముట్టజెప్పిన కేసీఆర్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను అరెస్టు చేయరా
- ఇటలీ దేశపు బిడ్డ రాహుల్ క్విట్ ఇండియా



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 11:** దుర్మార్గుడైన కేసీఆర్ కు ప్రజలు నో ఎంట్రీ చెప్పారని, దశమ గ్రహమైన ఆయన రీ ఎంట్రీ కోసం నవగ్రహ యాగం చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. "సంస్థాగత పర్వం"లో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి ఎస్.ఆర్. కన్వెన్షన్ లో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులతో కలిసి ముఖ్య అతిథి బండి సంజయ్ పలువురికి సభ్యత్వ రశీదును అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన బిడ్డ కోసం యాగం చేసిన కేసీఆర్ వరదల వల్ల సర్వం కోల్పోయిన ప్రజల కోసం ఎందుకు యాగం చేయలేదని ప్రశ్నించారు. మోసగాళ్లకే మోసగాడు అయిన కేసీఆర్ ప్రజా వ్యతిరేక పాలనపై బిజెపి చేసిన పోరాటానికి భయపడి రెండు పెగ్గులు తాగెటోడు ఫుల్ బాటిల్ తాగే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు కెసిఆర్ ముడుపులు ముట్టజెప్పినందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనను అరెస్టు చేయడంలేదని ఆరోపించారు. రాబోయే జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని తరిమి తరిమి కొడతామని, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేస్తాయని, అయినా నూటికి నూరు శాతం మేయర్ పీఠాన్ని బిజెపి దక్కించుకుంటుందని వ్యాఖ్యానించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అమెరికాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యానించాడని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటలీ దేశపు బిడ్డ రాహుల్ క్విట్ ఇండియా అంటూ హెచ్చరించారు. బిజెపి రిజర్వేషన్లు రద్దు చేస్తుందని గత ఎన్నికల్లో అబద్దాలు చెప్పిన రాహుల్ ఇప్పుడు అమెరికాకు వెళ్లి రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించినందుకు భారతీయులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, జాతీయ జెండాపై గౌరవం లేని రాహుల్ గాంధీకి భారత దేశంలో ఉండే అర్హత లేదని విమర్శించారు.

18 కోట్ల సభ్యత్వంతో భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా కొనసాగుతుందని, ఈసారి మరో 10 కోట్ల సభ్యత్వం అదనంగా చేస్తామని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారని తెలిపారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ భారీ సంఖ్యలో సభ్యత్వం చేయించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొరదల నరేష్, సురభి రవీందర్ రావు, ఎల్.నరేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు, కోకన్వీనర్ మణిభూషణ్, సీనియర్ నాయకులు తోపుగొండ మహిపాల్ రెడ్డి, వసంత్ యాదవ్, కర్చర్ల ఎల్లేష్, గంగల రాధాకృష్ణ, ఆంజనేయులు సాగర్, రాజు శెట్టి, వరలక్ష్మి, కొత్తపల్లి పద్మ, మహేశ్వరి, మేరీ, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

2

## నిత్య సాధనతో క్రీడల్లో రాణించాలి

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**చొప్పదండి,సెప్టెంబర్11 (నవభూమి):** చొప్పదండి మండలంలో బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. చాకుంట గ్రామానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది రాజేందర్ తండ్రి బాలయ్య, ఆర్నకొండ గ్రామానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న తండ్రి మల్లయ్య చనిపోగా వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కాట్నపల్లి, కొలిమికుంట, చొప్పదండి లో చనిపోయిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గుమ్లాపూర్ గ్రామానికి చెందిన బీసవేని శ్రీనివాస్ గౌడ్ మరణించగా వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను కేంద్ర బృందానికి స్వాగతం పలికిన కలెక్టర్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు,రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, పంట, పశు సంపద నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు, కల్నల్ కెపి సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప కాగి, ఎస్ కె కుష్వాహ, టీ. నియలకన్నన్, డాక్టర్ శశివర్ధన్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, సెక్రెటరీ మైన్స్ అండ్ జియలజీ సురేంద్రమోహన్‌లి తదితరులకు రోడ్లు ,భవనాల అతిథి గృహంలో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర రావు, తొర్రూరు ఆర్డిఓ నరసింహారావు, మరిపెడ తహసిల్దార్ డి.సైదులు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులు, ఉన్నాను.

## గణేశ్ విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (క్రైం ) నవభూమి, సెప్టెంబర్ 11:** గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకుని నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించుకోవాలని సూచించారు.

# ఎల్టిఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత




**వాజేడు సెప్టెంబర్ 11 నవభూమి:-** షెడ్యూల్ ఏరియాలో ఏజెన్సీ భూ బధలాయింపు నిరోధక చట్టం ఉల్లంఘనకు గురి అవుతోందని ఎఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.నూతనంగా విధుల్లో చేరిన తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ ను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. వాజేడు మండలంలో రెవిన్యూ అధికారులు ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి వలస గిరిజనేతరులు కబ్జా చేసిన ప్రభుత్వ భూములకు పట్టాలు జారీ చేసినట్లు తహసీల్దార్ కు తెలిపినారు.గతంలో చట్టవిరుద్ధంగా జారీ చేసిన పట్టాలను గుర్తించాలని అన్నారు. అక్రమ పట్టాల పైన నివేదిక తయారు చేసి రద్దు చేయాలని కలెక్టర్ కు సిఫారసు చేయాలని కోరారు 1/70 చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత సెటిల్మెంట్ పట్టాలు చెల్లవని అన్నారు. వాజేడు మండలంలో ఎల్టి ఆర్ చట్టం అమలుకు నోచుకోవడం లేదన్నారు. అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ కొంతమంది రెవిన్యూ అధికారులు ఎల్టి ఆర్ చట్టాన్ని అమ్ముకుంటున్నారని విమర్శించారు.ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న గిరిజనులకు మాత్రం పట్టాలు ఎందుకు చేయడం లేదని నిలదీశారు.వాజేడు తహసీల్దార్ కార్యాలయం అక్రమ పట్టాల తయారీ కేంద్రంగా మారిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రెవిన్యూ శాఖా అధికారులు మాత్రం గిరిజనేతరులకు



కాపలా దారుల్లాగ వ్యవహరిస్తున్నట్లు విమర్శించారు. ఇక్కడ దానాలు,ఇనాంలు లు, పసుపు కుంకుమ క్రింద భూముల బదిలీలు గిరిజనేతరులకు చేయడం నేరం అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతం లో రాజ్యాంగ బద్దంగా నిషేదించ బడ్డ వలస గిరిజనేతరులకు ప్రభుత్వ భూములను అణువమశికంగా క్రింద పట్టాలు ఎలా చేస్తున్నారని మండిపడ్డారు. అర్హత ఉన్న ఆదివాసీలకు మాత్రం అసైన్మెంట్ పట్టాలు ఇస్తున్నారని అన్నారు. అసైన్మెంట్ పట్టాలకు వ్యవసాయ రుణాలు ఆదివాసీలకు ఇవ్వడం లేదని ప్రభుత్వ భూములను కబ్జా కొరలై వలస గిరిజనేతరులకు దారదత్తం చేస్తున్నారని అన్నారు. వాజేడు మండలం లో గిరిజనుల పట్టా భూములను వలస గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కబ్జా దారులను గుర్తించి పట్టాలు రద్దు చేసి, భూములను ఆదివాసీలకు అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోఠీ మహిళా యూనివర్సిటీకి సాకలి ఐలమ్మ పేరు నామకరణంపై హర్షం వ్యక్తం చేసిన రజక విద్యార్థి సంఘం నాయకులు

- ప్రజా సంఘాల నాయకుల హర్షం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు
- కోఠీ మహిళా యూనివర్సిటీ కి సాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రజక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

**వీపనగండ్ల సెప్టెంబర్ 12 నవభూమి-** ఉస్మానియా యూనివర్సిటీ లో రజక విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వానికి వివిధ సంఘాల విద్యార్థి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్,మరియు కోడూరి రఘు మాట్లాడుతూ,,, తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా యూనివర్సిటీ కి తెలంగాణా తల్లి వీరనారి తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం సంతోషం గా ఉంది అని తెలంగాణా ప్రభుత్వం నికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ



విద్యార్థి సంఘాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి పాలాభిషేకం చేసారు, గత ప్రభుత్వం పది సంవత్సరాలనుండి ఐలమ్మ ను విస్మరించి అవమానపరిచింది అని అనేక సందర్భాలలో కోటి మహిళా యూనివర్సిటీ కి పేరు పెట్టాలి అని చెప్పిన, చేయలేదని ట్యాంక్ బండ్ మీద ఐలమ్మ స్థూపం ఏర్పాటు చేయాలనీ కోరిన ఏర్పాటు చేయలేదని విమర్శించారు, కోటి యూనివర్సిటీ ఆవరణం లో ఐలమ్మ స్తూపం ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాని కోరారు.ఈ కార్యక్రమం లో రజక విద్యార్థి సంఘము నాయకులు డాక్టర్ లింగమయ్య, ఎల్చాల వంశీ, గుండ్రవుతుల శ్రీకాంత్, ఆదివాసీ విద్యార్థి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బట్ట వెంకటేశ్వర్లు, బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కోర్డినేటర్ బోర్రెల్లి సురేష్ మరియు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు శ్రవణ్, ప్రసాద్, వంశీ, రవి తదితరులు ఉన్నారు

# నిత్య సాధనతో క్రీడల్లో రాణించాలి

- నలంద విద్యాసంస్థల అధినేత డాక్టర్ డోలి సత్యనారాయణ

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి -** క్రీడల్లో నిత్య సాధన తో జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు కావాలని నలంద విద్యాసంస్థల అధినేత డాక్టర్ డోలి సత్యనారాయణ సూచించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14 15 16 తేదీల్లో నిర్మల్ లో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్స్ బేస్ బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా డాక్టర్ డోలు సత్యనారాయణ రిటైర్డ్ సిఐ అంబటి రవీందర్ హాజరయ్యారు. క్రీడాకారుల నిర్దేశించి డాక్టర్ డోలు సత్యనారాయణ మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే అన్ని రంగాలతో పాటు క్రీడల్లోనూ రాణించవచ్చని సూచించారు. ప్రపంచంలోనే అధిక జనాభా ఉన్న భారతదేశ నుంచి ఒలంపిక్స్ క్రీడల్లో రాణించలేకపోతున్నారని అందుకు కారణం నిరంతర సాధన లేకపోవడమేనని అన్నారు. అంచలంచలుగా క్రీడల్లో రాణిస్తూ జాతీయ



అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని క్రీడాకారులను ప్రోత్సహించారు 60 మంది క్రీడాకారులు ఎంపికల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కల్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికల్లో జిల్లా అధ్యక్షులు పుప్పాల సంజీవరావు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ సమ్మెట ప్రేమ్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పద్మావతి, హెచ్ఎఫ్ మాజీ జిల్లా సెక్రెటరీ శంకర్ నాయక్, నేరడ మోడల్ స్కూల్ పిఇటి సురేష్ సీనియర్ క్రీడాకారులు, పాల్గొన్నారు

# సభ్యత్వ నమోదులో కార్యకర్తలు మహోద్యమంలా ముందుకు సాగాలి: ఎమ్మెల్యే పాల్వాయి హరీష్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** మెదక్ జిల్లా సభ్యత్వ నమోదు లోకార్యకర్తలు మహోద్యమంల ముందుకు సాగాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ సూచించారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లోబిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినసభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ,రాష్ట్ర నాయకులు డాక్టర్ మురళి గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ సభ్యత నమోదు లో ప్రతి ఒక్క కార్యకర్త మహోద్యమం లా ముందుకు సాగించాలని పిలుపుని చ్చారు. ఈ సభ్యత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లో బిజెపి సత్తా చాటేందుకు ఎంతో దోహదపడు తుందన్నారు. ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి అత్యధికంగా సభ్యత్వాలు చేసి మద్దతుగా నిలవాలన్నారు.కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీ రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎం ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ లు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి వెలుముల మహేశ్వరి ,మోర్చాల జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, గడ్డం కాశి నాథ్ సీనియర్ నాయకులు రాగి రాములు వివిధ మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, పోగుల రాజు, రంజిత్ రెడ్డి,ప్రభాకర్, బి రాములు, చంద్రశేఖర్, భాను మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చిట్యాలపల్లిలో పోషణ మాసం కార్యక్రమం



**చొప్పదండి, సెప్టెంబర్ 11 (నవభూమి):** చొప్పదండి మండలం చిట్యాల పల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యత,పూర్వ ప్రాథమిక విద్య,కిచెన్ గార్డెన్, ఆరోగ్య మహిళ ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎ సి డి పి ఓ నర్సింగరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి సారిక, డాక్టర్ శ్రీకాంత్, ఏ ఎన్ ఎం సుజాత, అంగన్వాడీ టీచర్ గీతారాణి పాల్గొన్నారు.

# గణేష్ నగర్‌లో అన్నదానం

**చొప్పదండి,సెప్టెంబర్11(నవభూమి):** చొప్పదండి గణేశ్ నగర్ లోని వినాయక మంటపంలో భక్తులకు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమరెడ్డి కమిటీ నిర్వకులు పెంటి భూమయ్య కొక్కుల రాంమోహన్ రాంచంద్రం నారాయణ గౌడలక్ష్మయ్య కస్తూరి శుభ శుభశేఖర్ వెంకటేశం చెటిపెల్లి నరేందర్ బాలి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా ప్రజల చిరకాల కోరిక ఫలించింది

- మెడికల్ కళాశాల అనుమతికి సహకరించిన అందరికి ధన్యవాదాలు
- పక్కా భవనం నిరాణానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటాం
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్





**మెదక్ ప్రతినిధి నవభూమి-** మెదక్ జిల్లా ప్రజల చిరకాల కోరిక మెడికల్ కళాశాల కు ఢిల్లీ నుండి అనుమతి లభించడం జిల్లా ప్రజల కోరిక నెరవేరిందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ లోని మెడికల్ కళాశాల భవనం ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ ను కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను అభివృద్ధిలో ముందువరుసలో ఉంచుతానని ఆయన తెలిపారు. అదే విధంగా మెడికల్ కళాశాలకు అనుమతి కొరకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు మరియు రాష్ట్ర మంత్రి వర్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాల కు అనుమతి లభించడంతో మెడికల్ కళాశాలకు పక్కా భవన నిర్మాణం కొరకు స్థలం ను నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ తో పరిశీలించమాని పక్కా భవనం నిర్మాణం కొరకు త్వరితగతిన చర్యలు చేపడ్తామని ఆయన హామినిచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, షమి, లక్ష్మినారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రావ్, బొజ్జ పవన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లు గంగా నరేందర్, మధుసూదన్ రావు, నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భరత్, మార్గం నాగరాజు, శంకర్, శ్రీనివాస్ చౌదరి, లక్కరు శ్రీనివాస్, పరుశురాం, సాదిక్, బాని, మహేశ్ గౌడ్, హాఫీజోద్దీన్, గంగాదర్, పవన్ శ్రీకార్, లల్లూ, రాజా సింగ్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివదయాల్, ఎంఆర్ఓ లక్ష్మణ్ తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# దుబాయిలో ఘనంగా వినాయక ఉత్సవాలు



**జన్నారం, నవభూమి :-** దేశం గాని దేశం పరాయి ఎడారి దేశంలో కూడా మతాలకు అతీతంగా, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తు వైభవోపేతంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఉత్సవాలను గత సంవత్సరల లాగే నిర్వహించి వినాయడుకి ఐదు రోజులపాటు పూజలు చేసి బుధవారం నాడు నిమజ్జనం చేయండం జరుగుతుందని అని వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య అన్నారు రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయినా ఇప్పటికీ గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీ నిలబెట్టుకోపోతున్నాయిఅని, మరియు ఏప్రిల్ 16, 2024 హైదరాబాద్ లో దక్కన్ హోటల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా లో శ్రీ రేవంత్ రెడ్డి మా గల్ఫ్ సంఘాల సమావేశంలో ఈ సెప్టెంబర్ 17 తేదీలోపు "గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్" ఎ ర్పాటుకు ఇచ్చిన మాటకు సానుకూలంగా ఉండేలా మరియు గల్ఫ్ లో చనిపోయిన గల్ఫ్ కార్మికులకు వేములవాడ నియోజకవర్గంలో ఇద్దరి కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సాయం ఇచ్చిన విధంగా మిగతా కార్మిక కుటుంబాలకు ఇచ్చేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి మనసు మారేలా నెరవేర్చేలా అలాగే గల్ఫ్ కార్మికులు ప్రజలందరూ బాగుండాలని ఆ విఘ్నేశ్వరుని కోరుకోవడం జరిగింది అని అన్నారు. ఇస్లామిక్ దేశంలో కూడా హిందూ పండుగలకు ఇక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండటం చాలా సంతోషమని యూఏఈ దుబాయ్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు దుబాయ్ నుండి శరవాణి ద్వారా తెలిపారు.

పూజా కార్యక్రమలలో దుబాయ్ శాఖ అధ్యక్షులు మహ్మద్ అలీమ్ ,కడం మండల ఇంచార్జ్ ధర్మాజీ సత్తన్న,బార్ దుబాయ్ కోఆర్డినేటర్ కునారపు రమేష్, కుక్కల రాంరెడ్డి,సంగేపు గంగారం, నంబయ్య, సురేష్, నాని, విశాల్ రావు, రామన్న, వెంకటేష్, రాకేష్, వినోద్, దినా భక్తులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి,మెదక్ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

- మెడికల్ కళాశాల అనుమతి కోసం ఎమ్మెల్యే కృషి హర్షణీయం
- మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్



**మెదక్ ప్రతినిధి నవభూమి:** మెదక్ జిల్లా కు మెడికల్ కాలేజ్ అనుమతి కోసం చేసిన కృషి హర్షణీయం అని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ జిల్లా కు కేంద్రం మెడికల్ కళాశాల మంజూరు చేస్తూ అనుమతి ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు స్థానిక రాం దాస్ చౌరస్తాలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలాగే బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ మెడికల్ కళాశాల అనుమతి కోసం చేసిన కృషి ఎనలేనిదని మెదక్ జిల్లా నుండి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ లు దాయర లింగం,అవారి శేఖర్, సమియోద్దీన్, లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు మధుసూదన్ రావు,ప్రభాకర్ రెడ్డి, జీవన్ రావు,గంగా నరేందర్,ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, దుర్గాప్రసాద్,రవి హాఫిజోద్దీన్,అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత: సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తింపు




**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 11 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో నేన్నెల మండలం పొత్యాల గ్రామానికి చెందిన "తలాడి సతీష్" అనే వ్యక్తి జులై 31వ తారీఖు నాడు తన మొబైల్ ఫోన్ భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్నాడు. బాధితుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి పోయిన మొబైల్ ఫోను ట్రేస్ చేసి గుర్తించి. బుధవారం నాడు బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై బి.రాములు మాట్లాడుతూ... ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టున్న మరియు దొంగతనానికి గురైన బాధితులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా వారు పేర్కొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ RCO ఆఫీసు మహబూబాబాద్‌లోనే కొనసాగించాలి

- తెలంగాణ గిరిజన సంఘం(TGS )-SFI జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ SFI పట్ల మధు
- ఆర్ సి ఓ కార్యాలయం ముందు ధర్నా
- ములుగు తరలించాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలి




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో 3 జిల్లాల పరిధి ట్రైబల్ రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం ను మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలోనే కొనసాగించాలని డిమాండ్ చేసారు. బుధవారం ఆర్సిఓ కార్యాలయంలో ముందు ధర్నా అనంతరం %ట+గా% జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ %వాఖీ×% జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడుతూ..మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎప్పటి నుండో కొనసాగుతున్న %=జూ% కార్యాలయం లిములుగు జిల్లాకు తరలించాలనిలి కొంత మంది ప్రభుత్వ మంత్రి అండదండలతో కుట్ర చేస్తున్నారని , తక్షణమే ఆ ఆలోచనను వెనక్కి తీసుకోవాలి అని. ఎక్కువ శాతం మైబాద్ జిల్లాలోని గురుకులాలు ఉన్న తెలుగు తరలించడం దుర్మార్గమని అన్నారు....కేలోత్ సాయికుమార్ మాట్లాడుతు..ఇప్పటికే ఐటిడిఏ ఆపీసు ములుగు దగ్గర్లో ఏటూరునాగారం లో వుందని,మళ్ళీ %=జూ% ఆపిసును ములుగు తరలించడం అంటే మహబూబాబాద్ జిల్లా ప్రాంత వాసులకు అన్యాయం చేయడమే అని ధ్వజమెత్తారు ....మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో కచ్చితంగా వుండాల్సిందే అని డిమాండ్ చేశారు....లేని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించరు... గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ... అన్న తమ్ముడు లాగా ఉన్న ఆదివాసి గిరిజనుల మధ్య చిచ్చుపెట్టే ఆలోచన చేస్తే మాత్రం మంత్రి సీతక్కని రాష్ట్రంలో తిరగనివ్వమని ఉన్నారు మెజారిటీ బై మైనార్టీ లో భాగంగా మానుకోట జిల్లాలో 16 గురుకులాలు ఉండగా భూపాల్ పల్లిలో రెండు ములుగులో 8 ఉంటే ఎక్కడున్నా ఆర్ సి ఓ కార్యాలయాన్ని ములుగు చేర్చాలని ఆలోచన దుర్మార్గమని అన్నారు. గిరిజన యూనివర్సిటీ ములుగు జిల్లాలో ఉంటది. %×ణూా% ములుగు జిల్లాలో ఉంటది గిరిజన శాఖ సంబంధించిన మూడు జిల్లాల గురుకులాల హెడ్ ఆఫీస్ ఆర్ సి ఓ కార్యాలయం కూడా తరలించడం గిరిజనులు సమస్య వలయంలో పడటం కోసం ప్రయత్నం చేయడమే అని మండిపడ్డారు... ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ వెంకన్న %వాఖీ×% జిల్లా కో- కన్వీనర్ సూర్య ప్రకాష్ . జ్యోతిబాసు . కమిటీ సభ్యుడు రాజేష్ వీరేందర్.. గిరిజన సంఘం నాయకులు కోటియా నాయక్. వీరన్న నాయక్. సోమ్లా నాయక్ ఇతరులు పాల్గొన్నారు..

# అంజనీపుత్ర ఆధ్వర్యంలో మహా అన్నదానం

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య



**(మంచిర్యాల సెప్టెంబర్ 11 నవభూమి)** అంజనీపుత్ర సేవలు ఆదర్శనీయమని మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య అన్నారు. బుధవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య ,అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ అంజనీపుత్ర యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. గణనాథుని నవరాత్రులు ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఎస్ .కిషన్, సదానందం, డైరెక్టర్‌లు ప్రజలు పాల్గొన్నారు.

### గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు

# మహా అన్నప్రసాద వితరణ,భజనలు



**కాటారం,సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో పలు గ్రామాలలో వీధి వీధిన గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం రోజున సబ్ స్టేషన్ పల్లె గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో బాగంగా ప్రత్యేక పూజలు,భజన,కీర్తనలు చేసారు. ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించి, మాచర్ల మణి - సత్యనారాయణ దంపతుల ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఎఱ్ఱగుంటపల్లె గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గౌరోజు శ్రీనివాస్ తెలిపారు.నవరాత్రుల్లో బాగంగా ఐదవ రోజు గారెపల్లి గ్రామంలోని లక్ష్మీ దేవర ఆలయం లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కడారి సుభద్ర - రాజయ్య దంపతుల ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు. ఈ మండపం వద్ద గణపతికి 51 కేజీ ల లడ్డు ను నైవేద్యంగా పెట్టారు. ఈ లడ్డూను నవరాత్రులు తర్వాత లక్కీ డిప్ ద్వారా తీయ బడునని కమిటీ సభ్యులు తెలిపారు. రుసుం 10/- చెల్లించి గణేష్ మండపం వద్ద పేరు నమోదు చేసుకో గలరని మిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు.



రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కూడా గణపతికి ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు , అభిషేకాలు నిర్వహించారు. ఆదర్శనగర్ గణేష్ మండపం వద్ద కాలని వాసులు గణపతికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం సింగిరెడ్డి మదూకర్ దంపతుల ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.గారెపల్లి హనుమాన్ టెంపుల్ లో ఏకాహం (24 గంటల భజన)కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఐదవ రోజు గణపతి పూజా కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

# దివ్యాంగుల రఘు ఆపద్బాంధవుడు

- ఎంతోమంది వికలాంగులకు వీల్ చైర్ల పంపిణీ
- రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ అవుతున్న రఘు చేసిన సహాయం
- ఇంస్టాగ్రామ్‌లో మెసేజ్ చేస్తే చాలు నేరుగా ఇంటికి వెళ్లి సాయం చేస్తారు

**కురవి సెప్టెంబర్ 11 నవభూమి:** ఇటీవల ఓ గిరిజన కుటుంబం దైవదర్శనానికి కురవి రాగ అక్కడే వికలాంగత్వంతో అవస్థలు పడుతున్న నువ్వు బాలికను చూసి ప్రభువు చలించిపోయరు . ఆ దృశ్యం చూసిన తక్షణమే ఎలాగైనా ఆ కుటుంబానికి చేయూతను అందించాలని దృక్పథంతో రఘు వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళ హచాలి కూతురు వికలాంగరాలు కావడంతో ఆమెకు వీల్ చైర్ను అందించేందుకు సిద్ధమయ్యారు వారికి మాట ఇచ్చి సహాయార్థులను సంప్రదించి కోరిన కోరిక మేరకు వీల్ చైర్ అందించారు. ఇప్పటికే ఇంస్టాగ్రామ్ ద్వారా రాష్ట్రంలో ఏ మూలన ఉన్న వికలాంగులు వారికి ఏదో విధంగా సహాయం చేయడం పట్ల ఆయన చేస్తున్న వీడియోలు వైరల్ అయి రఘు రాష్ట్ర వ్యాప్తంగా ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎంతోమంది వికలాంగులకు సహాయం చేసిన నేపథ్యంలో వికలాంగులకు ఒక ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడుగా మారిపోయారు. ఇంస్టాగ్రామ్ లో మెసేజ్ వస్తే చాలు తెల్లారికే వారి ఇంటికి సహాయం పంపిస్తారని ఆయనకు గొప్ప పేరు ఉంది. ఎంతోమంది పేదవారికి ఇలానే సహాయం చేసేలా సహకరిద్దాం. ఆయన వెంట గూడూరు సంతోష్, చింతమల్ల రాజు, బండారి



కార్తీక్, కల్లేపు పవన్, అను తదితరులు ఉన్నారు.

## వారంలో రోడ్డు పనులు ప్రారంభించాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల నవభూమి :** మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామములో జరుగుతున్న రహదారి డ్రైనేజీ పనులను బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించారు. గతంలోనే రోడ్డు నిర్మాణంకు టెండర్ జరగగా కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభించలేదు. డ్రైనేజీ పనులు నత్తనడక సాగడం పై అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకొని వారం రోజులలో పనులు ప్రారంభం చెయ్యాలని అధికారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనందరెడ్డి,సీనియర్ నాయకులు ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,మ్యక లక్ష్మన్,అగంతం వంశిధర్,ముత్యాల నరసింహారెడ్డి, నక్క అనిల్, రమేష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చంద్రశేఖర్‌కు క్యాబినెట్ స్థాయిలో స్థానం కల్పించాలి

**చంద్రశేఖర్ ప్రభుత్వానికి సలహాలు సూచనలు అనుభవ పూర్వకంగా ఇస్తారు**

**మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి బుచ్చిరెడ్డి వినతి**





**వికారాబాద్ సెప్టెంబర్ 11 నవభూమి జిల్లా ప్రతినిధి–** గతంలో వికారాబాద్ ప్రాంతానికి ఐదుసార్లు ఏకచాటుగా ఎమ్మెల్యేగా విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా చేసిన అనుభవం ఉన్నందున ఆయనకు క్యాబినెట్ హెూదా కల్పించి ఆయన సేవలు వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పార్టీ అధిష్టాన వర్గం సీనియర్ నాయకుడైన డాక్టర్ ఏ చంద్రశేఖర్ కు క్యాబినెట్ టట్ పోస్ట్ కేటాయించి ఆదుకోవాలని పలువురు చంద్రశేఖర్ అభిమానులు కోరుతున్నారు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బి బుచ్చిరెడ్డి చూపించారు కేంద్ర అధిష్టానం వర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్టేట్ ఎన్నికల ఇన్చార్జి తదితరులు అందరు కలిసి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ను క్యాబినెట్ లోకి తీసుకొని ఆయన సేవలో వినియోగించుకోవాలని వికారాబాద్ జహీరాబాద్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

## పాషా దీక్షకు టిఎస్ టిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 11 నవభూమి:** ఆళ్లపల్లి మండలంలో ఓల్డ్ పెన్షన్స్ స్కీం, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్జిటిలకు ఓటు హక్కు కోసం 108 రోజుల పాటు ఫలహారదీక్ష చేస్తున్న ఎంపీపీఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. మహమూద్ పాషకు టీఎస్ టిటిఎఫ్ సంపూర్ణ మద్దతును తెలిపారు. టీఎస్ టిటిఎఫ రాష్ట్ర కార్యదర్శి, ఎంపిపిఎస్ బొడైకుంట ఎల్ఎఫ్ఎల్ హెచ్.యం లావుడ్యా రాందాస్ నాయక్, ఎంపిపియస్ పాతూరు హెచ్.యం.అశోక్ ఫలహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేశారని పాష తెలిపారు

## భారీ మొసలి ఉన్న ఔడ కుంట పరిశీలన

- ఫారెస్ట్ ఆఫీసర్ రాణి, కల్వరాల నరసింహ
- గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన రాత్రి వేళల్లో ఇటు వైపుగా వచ్చినప్పుడు జాగ్రత్తగా వెళ్లాలన్న ఫారెస్ట్ అధికారులు







**వీపనగండ్ల సెప్టెంబర్ 12 నవభూమి–** వీపనగండ్ల మండలం పరిధిలోకల్వరాల గ్రామంలోని ఔడ కుంట( బాల్ రెడ్డి కుంట) లో మొసలి సంచరిస్తూ రోడ్ మీదకు వస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కల్వరాల నరసింహ వనపర్తి జిల్లా డిఎఫ్ఓ నవీన్ రెడ్డి తో మాట్లాడారు.వెంటనే స్పందించిన డిఎఫ్ఓ ఫారెస్ట్ అధికారి రాణి ని గ్రామానికి పంపించారు.ఫారెస్ట్ అధికారి రాణి తో కలిసి గ్రామ మాజీ సర్పంచ్ హుస్సేన్, సింగిల్ విండో డైరెక్టర్ జుర్రు నరసింహ, దండుగల సుధాకర్ మరియు గ్రామ యువకుల కుంటను పరిశీలించారు.మొసలి తిరుగుతున్న జాడలను వారు కనిపెట్టారు.కుంట నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున సాధ్యమైనంత వరకు మొసలి నీ పట్టుకుంటామని వారు తెలియజేశారు.గ్రామ ప్రజలు మరియు వాహనదారులు రాత్రి వేళల్లో ఇటు వైపుగా వచ్చినప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తరుణ్ కుటుంబానికి కొండ ఉపేందర్ చేయుత

- అనాధగా మారిన పసి బాలుడికి సహాయం అందించిన ఉపేందర్
- బియ్యంతో పాటు పలు నిత్యవసరాల పంపిణీ
- మానవసేవయే- మాధవ సేవ
- కొండ ఫ్యామిలీకి ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.





**కురవి సెప్టెంబర్ 11 నవభూమి:** ఇంటి పెద్దదిక్కును కోల్పోయామని బాధ నుంచి తెరుకోక ముందే ... రోజులు గడవకముందే ఆ ఇంట్లో ఇంకొక మరణం సంబంధించింది. నాన్నకు తల పరువు పెట్టిన ఆ బాలుడు నానమ్మ మరణానికి సైతం తలకొరివి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన కురవి మండల కేంద్రంలోని గుడిమల్ల భద్రయ్య కుటుంబంలో సంబంధించిన రోడ్డున పడ్డ ఆ కుటుంబానికి పలువురు దాతలు ధైర్యాన్ని ఇస్తున్నారు. ఇందులో భాగంగా అదే గ్రామానికి చెందిన కొండ ఉపేందర్ ఆ కుటుంబానికి చేయూతని అందించారు తినడానికి తిండి లేక విలువల్లాడుతున్న తరుణంలో బాలుడు తరుణ్ పరిస్థితిని గమనించి తక్షణమే వారికి తోచిన సహాయం చేయాలని ఆలోచన జర్నలిస్టులతో పంచుకోగా అప్పటికప్పుడు వారికి బియ్యం తో పాటు వివిధ రకాల నిత్యవసరాల సరుకులను అందించారు. ఆయన దాతృత్వాన్ని చాటుకోవడంతో పలువురు ఆయనను అభినందిస్తున్నారు, ఉపేందర్ మాట్లాడుతూ మానవులకు సేవ చేస్తేనే ఆ దేవునికి సేవ చేస్తున్నామని విషయాన్ని తాను దృఢంగా నమ్ముతానని వెల్లడించారు. కాగా ఇటీవల జర్నలిస్టులు పలువురు బాధ్యతాపరులు స్పందించి వారి కుటుంబానికి అండగా నిలవడం విధితమే. తమ కుటుంబానికి అండగా నిలిచిన కొండా ఫ్యామిలీకి బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో – కన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల ప్రధాన కార్యదర్శి తేజ ప్రమోద్ నాయక్, మండల బాధ్యులు గండమల్ల రోశయ్య, తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ



**అశ్వాపురం సెప్టెంబర్ 11 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం అటవీ శాఖ కార్యాలయం నుండి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లిన అటవీ శాఖ అధికారులు సిబ్బంది. అశ్వాపురం రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు జగదాంబ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. మానవాళి మనుగడకు ప్రాణవాయువు అందిస్తూ, సకల జనుల హితం కోరుతున్న అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ రమేష్ మాట్లాడుతూ ముందుగా అడవిని కాపాడుతు అమరులైన అటవీ ఉద్యోగులకు నివాళు లర్పించి వారి సేవలను కొనియాడారు. అడవిని మనం కాపాడితే, అవి మనకు రక్షణ ఇస్తాయని, భావితరాలకు అండగా నిలుస్తాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై ప్రధాన దృష్టి సారించి, నర్సరీల పెంపకం చేపడుతోందని తెలిపారు. వన్యప్రాణులను కూడా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు మొక్కలు పెంపకం నాటి ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం రేంజర్ రమేష్, డిఆర్ఓలు, ఎఫ్ బి ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు హనుమాన్ మందిరంలో గణేశుని లడ్డుకు దక్కించుకున్న శ్రీనివాస్ గౌడ్



**వికారాబాద్ సెప్టెంబర్ 11 నవభూమి జిల్లా ప్రతినిధి-** మోమిన్ పేట మండల పరిధిలో దుర్గం చెరువు గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి నిమజ్జనం రోజు లడ్డూను వేలం పాటకు గ్రామస్తుల అందరి సమక్షంలో వేలం పాట పాడారు ఉత్సాహ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం లడ్డు వేలం వేయగా పి చంద్రశేఖర్ బ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్ పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో 26 వేలకు శ్రీనివాస్ గౌడ్ కైవసం చేసుకున్నాడు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సా కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు

# గంగారం మోడల్ స్కూల్‌ను సందర్శించిన సబ్ కలెక్టర్







**కాటారం,సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని గంగారం మోడల్ స్కూల్ ను బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ మండల పంచాయతీ అధికారి వీరస్వామి తో కలిసి అకస్మాత్తుగా సందర్శించారు. విద్యా బోధన, బోజన సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను తిరుగుతూ, వంట గదిని తనికిచేసారు. మోడల్ స్కూల్ లో కావాల్సిన వసతుల గురించి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అమ్మా ఆదర్శ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఇంకా కావల్సిన పనుల గురించి ఆరా తీసి నోట్ చేసు కున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనుల గురించి పూర్తి స్థాయిలో నివేదికను తొందరలో అందజేయాలని మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ఏఈ లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ఏఈ,ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శనగర్ గణేష్ మండపాన్ని సందర్శించిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

**కాటారం,సెప్టెంబర్ 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పి జి.రామ్మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తో కలిసి ఆదర్శనగర్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపం ను సందర్శించి గణపతి నవరాత్రి ఉత్సవాల గురించి అడిగి తెలుసుకున్నారు.గణేష్ మండపం వద్ద తగు జాగ్రత్తల తీసుకోవాలనీ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు.ఈ కార్య క్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి,ఎస్ఐ మ్యాక అభినవ్, పోలీస్ సిబ్బంది,ఆదర్శనగర్ కాలని వాసులు పాల్గొన్నారు.



# దుర్గం చెరువు గ్రామంలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం








**వికారాబాద్ ప్టెంబర్ 11 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం లో రాజకీయ పార్టీలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రజలు రాజకీయాలకతీతంగా కులమతాలకతీతంగా అందరూ పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఎస్సై అరవింద ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు డిజె సౌండ్లతో రికార్డు డ్యాన్సులతో కోలాటాలు ఆటపాటలతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది ఈ కార్యక్రమంలో వేమారెడ్డి మల్లయ్య యాదవ్ మాజీ ఎంపిటిసి కుషన్ కుమార్ మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు

# జంగాలకుంట చెరువు కట్టను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**కురవి సెప్టెంబర్ 11 నవభూమి:** ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలోని నేరడ కాకుల బోడు తండా శివారు జంగాలకుంట చెరువు కట్ట తెగిపోవడంతో బుధవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్అ నుచరులతో పరిశీలించారు. ఇంత కట్ట తెగి దిగువనున్న రైతుల పంటలు నష్టపోయారని తక్షణమే వారిని ఆదుకోవాలని అన్నారు. అనంతరం పలువురు రైతులతో మాట్లాడారు. ఆయన వెంట సొసైటీ కురవి చైర్మన్ దొడ్డా గోవర్ధన్ రెడ్డి, ఉద్యమ నాయకులు యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవి నాయక్ ,నేరడ మాజీ సర్పంచ్ గుండోజు శ్రీను, కుదురుపాక చుక్కయ్య, గుగులోత్ కిషన్ ,మాజీ ఎంపీటీసీ రవీందర్,జక్కుల సందీప్, లింగన్న, బిక్షపతి , సురేష్ , బద్రు, వీరన్న, సుమన్,రవీందర్, వీరన్న తదితరులు ఉన్నారు.

# కళాశాలలో హాజరు శాతం పెంచాలి

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 11:** కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి హెచ్ మధార్ అధ్యాపకులకు సూచించారు. గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించి కళాశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించారు.

# అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టిన వారికి బహుమతి



**వికారాబాద్ సెప్టెంబర్ 11 నవభూమి జిల్లా ప్రతినిధి-** మూలమాల గ్రామానికి చెందిన నవాబుపేట మండలం వికారాబాద్ జిల్లా చెందిన గొంగుపల్లి మాణయ్య వికారాబాద్ జిల్లా గంగుపల్లి మాణయ వయసు 58 సంవత్సరాలు ఈ ఫోటోలోని వ్యక్తి ఆగస్టు 30న ఇంటి నుండి వెళ్లి సెప్టెంబర్ 8న సంగారెడ్డి చౌరస్తాలో తప్పిపోయినాడు ఇతని బంధువుల దగ్గర మిత్రుల దగ్గర వెతికిన ప్రయోజనం లేదు దీంతో పత్రికా పరంగా సహకారం అందించాలని వారు సూచించారు 955 00 3683,, 970 140 3936 నెంబర్లకు సమాచారం ఇవ్వండి

# వరద బాధితులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్




**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 11:** ఇటివల కురిసిన భారీ వర్షాలకు ముంపు కు గురైన వరద బాధిత కుటుంబాలకు సహాయక చర్యలు, ఆర్థిక సహాయం చేయడం లో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆరోపించారు. గార్ల సిఐటియు కార్యాలయంలో ఆకుల రాజు అధ్యక్షతన బుధవారం జరిగిన సిఐటియు జిల్లా సమీక్ష సమావేశం లో భాస్కర్ మాట్లాడుతూ పది రోజుల పాటు వరద లతో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలను అతలాకుతలం చేసిందని, ఇండ్లు,ఆస్తులు,కొంత మంది ప్రాణాలు సైతం కోల్పోయి ప్రజలు ఆర్తనాదాలు చేస్తున్న కేంద్రం పట్టించుకోలేదని, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులున్న పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో వరదలకు 5 వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని వరదలను జాతీయ విపత్తు గా ప్రకటించి 5 వేల కోట్ల రూపాయలను కేంద్రం సహాయం గా అందించాలని డిమాండ్ చేశారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు స్పెషల్ గ్రాంట్ క్రింద అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వయనాడ్ బాధితులకు యాబై వేలు,త్రిపుర లో యాభై వేలు రూపాయలు సిఐటియు అధ్వర్యంలో అందజేశామని తెలిపారు.ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో వరద బాధితులకు సిఐటియు అండగా ఉంటుందని,అయా రాష్ట్రాలలో సిఐటియు కమిటీ లు వరద బాధితులకు అండగా ఉండేందుకు కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ముంపునకు గురైన భాధితులకు సహయంగా సిఐటియు రాష్ట్ర కమిటీ నుండి జిల్లా కమిటీ కి యాభై వేల రూపాయలను అందించారు.ఈ సమావేశంలో కె వి పి ఎస్ రాష్ట్ర నాయకుడు సాధుల శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ రమా, కాసు మాధవి,జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్,జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి,కుమ్మరి కుంట్ల నాగన్న,దుండి వీరన్న,పి.మల్లయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి చేతిలో కుమారుడి హతం

**సూర్యాపేట–నవభూమి:** మద్యానికి బానిసై తరుచూ వేధిస్తున్న కుమారుడిని తండ్రి హతమార్చాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం కొత్తతండా పరిధిలోని బాపూజీతండాలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. మద్యానికి బానిసై డబ్బుల కోసం వేధిస్తున్న కుమారుడు బానోత కిరణ్(37)ని అతడి తండ్రి పంతులు గొడ్డలితో దాడి చేసి హతమార్చినట్లు స్థానికులు తెలిపారు. కిరణ్ తన తండ్రిని తరుచూ డబ్బులు ఇవ్వాలంటూ వేధిస్తూ ఉండేవాడని, బుధవారం సాయంత్రం భార్య బంధువుల ఇంటికి వెళ్లగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో తండ్రి పంతులుతో కిరణ్ మద్యంమత్తులో గొడవపడినట్లు స్థానికులు తెలిపారు. విసిగివేసారిన తండ్రి పంతులు పక్కన ఉన్న గొడ్డలితో కిరణ్‌పై దాడి చేయడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ సైదులు, సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి క్లూస్‌టీంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు.